# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 03 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 08


## యువత ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి




**ప్రజాపక్షం/రాయపర్తి:** యువత ఉపాధి మార్గాలను ఎంచుకోని ఆర్థికంగా స్థిరపడాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొర్రి రాజేందర్ కు చెందిన మణికంఠ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వయం ఉపాధి తో కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవచ్చని అన్నారు. అనంతరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గాడిపెల్లి యాకయ్య భార్య ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాం తి తీసుకుంటుండగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్ల య్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్, గుమ్మడివెల్లి శ్రీనివాస్, కత్తి సోమన్న, కత్తి యాకయ్య, చెన్నబోయిన యాకయ్య, గిరిక సురేష్, రాంపెల్లి రాజాలు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధన పనులకు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఆదివాం ఆలయ ప్రాంగణంలో కూర్మ యంత్ర శంకు పూజలు, జపములు ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు దుబ్బా రమేష్, కార్యదర్శి వేమిశెట్టి శ్రీనివాస్, సభ్యులు చింతల నిరంజన్, రామగోని సుధాకర్, వీరమనేని వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు పెండెం రామానంద్, మెరుగు లక్ష్మ ణ్ బాబు, పాలాయి రవి, కోదాటి వీరస్వామి పాల్గొనగా, అర్చకులు కృష్ణమాచార్యులు, వెంకటాచార్యులు, మాధవాచార్యులు, రామానుజాచార్యులు, ఆదిత్యాచార్యులు, శేషా చార్యులు, తరువాయి 2లో

## ప్రిన్సిపాల్ అలసత్వంపై కలెక్టర్ ఆగ్రహం



వివరాలు మెయిన్‌లో...







# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎ.శరత్



**ప్రజాపక్షం/నర్సాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద గిరిజన విద్యార్థుల కోసం రాష్ట్రంలో అనేక గిరిజన గురుకుల సంక్షేమ కళాశాలలను నిర్మించి వారికి మంచి విద్యను అందించి దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని గిరిజన గురుకుల సంక్షేమ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ప్రతి క్షణాని సద్వినియోగం చేసుకొని, విద్యార్థి దశలో బంగారు భవిష్యత్తు వైపు బాటలు వేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టరే శరత్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని అల్లూరి సీతారామ రాజు గిరిజన గురుకుల కళాశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలో కష్టపడి చదివి కళాశాలలకు అటు తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతిక్షణం సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాల తో పాటు మంచి భవిష్యత్తు ను సంపాదించుకోవచ్చు అన్నారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయి, విద్యార్థుల తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ ను అడగగా ఆయన వెంటనే స్పందించి ఆరో ఓ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఓఎస్‌డిడి శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జోన్ ఆర్‌సి గంగారాం నాయక్, సిఓఏ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ రాయి, వైస్ ప్రిన్సిపాల్ బలోజి కృష్ణ, కిషోర్, టిడిపి ఈటి కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ బడా బాబుల అనుకూల బడ్జెట్




**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్, బడా బాబుల అనుకూల బడ్జెట్‌గా ఉందని , సామాన్య ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని ఎంసిపిఐ( యు) వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేట గ్రామంలో ఎంసిపిఐ(యు) ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అనుకూల రాష్ట్రాలకు వేలాది కోట్ల రూపాయలు కేటాయించి, తెలంగాణకు మొండి చేయి చూపిందన్నారు. ఉద్యోగాల కల్పన ప్రస్తావన లేకుండా, వ్యవసాయ రంగంపై గతంలో ఉన్న ఎరువుల సబ్సిడీ తగ్గిందన్నారు. రూ.23 వేల కోట్ల రూపాయలు బిజెపి అనుకూల రాష్ట్రాలకు కేటాయించి, తెలంగాణకు అరా కోర నిధులతో సరిపెట్టిందన్నారు. రూ.26వేల కోట్లు రాష్ట్రం నుండి కేంద్రానికి పన్నుల రూపంలో చెల్లించిన ఈ రకంగా వివక్ష చూపడం తెలంగాణ రాష్ట్రంపై ఉన్న కపట ప్రేమ అర్థమవుతుందన్నారు. తెలంగాణకు నిధులు రాబట్టడంలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఎంపీలు ఘోర వైఫల్యం చెందారన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఫలితం శూన్యమైందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి తెలంగాణకు అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్, గుర్రం రవి, ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు .

## దాతృత్వం చాటిన చిన్ననాటి మిత్రుడు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాటలను చూసి ఆరోగ్యశ్రీ అలాగే వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ కోసం పోరాడి తన జాతి కోసం కాకుండా అందరికీ వర్తించేలా ఎన్నో పోరాటాలను చూసి ఆకర్షితుడైన గుండ రవి తన వంతుగా సాయం చేయాలని తన చిన్ననాటి మిత్రుడు దాతృత్వం చాటాడు. గోవిందరావుపేట మండలంలో నివసించే గుండ రవి ముది రాజ్ ఆర్‌టిసి డ్రైవర్ వెంకటాపూర్ స్కూల్లో చదువుకున్నప్పుడు తన మిత్రుడు తాను చేసే పోరాటాలను చూసి తాను ఏదైనా చేయాలని కోరిక ఉందని చెప్పి ఒక 100 ఎమ్మార్పీఎస్ కు సంబంధించిన టీ సెట్లు 100 టోపీలు 100 కండువాలు హైదరాబాదులో తీసుకొని తమ కోసం వెంకటాపూర్‌కు పంపించిన తమ అన్న గుండ రవన్న ముదిరాజ్ కు ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కమిటీ తరఫున,వెంకటాపూర్ మండల కమిటీ తరఫున ఎంఎస్‌పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ రవన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## 32వ డివిజన్ అధ్యక్షుడిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నగరంలోని 32వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పొగాకు సందీప్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/పర్వతగిరి:** మండల కేంద్రానికి చెందిన సొసైటీ డైరెక్టర్ చీదురు కిష్టయ్య గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. కాగా ఆదివారం జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌లు కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కిష్టయ్య కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాలు ఆదుకుంటామన్నా రు. సొసైటీ డైరెక్టర్‌గా కుల సంఘ పెద్ద మనిషిగా ఎన్నో సేవలందించారన్నారు. గ్రామంలోని ప్రతీ వ్యక్తితో కిష్టయ్య మంచితనంతో ఉండేవారన్నారు. నేడు ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నా రు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, టౌన్ అధ్యక్షు డు కూసం రాంచందర్, సీనియర్ నాయకుడు సునీల్‌రావు, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ మహేంద్ర, రంగు జనార్ధన్, సురేందర్‌రావు, కంటెం సుధాకర్, వర్ధినేని సతీష్‌రావు, వంగ సాయికృష్ణ, నరెడ్ల సమ్మయ్య, చనమాల న ర్సయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, రమేశ్, దుర్గేష్, కాంగ్రెస్ నాయకులు బొట్ల వీరస్వామి, వెంకటేశ్వర్లు, కనకరాజు, పాపారావు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## పొలాల్లో కరెంట్ తీగలు అమర్చితే చర్యలు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** పంట పొలాల్లో కరెంట్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు సిఐ అన్నారు. ఆదివారం అబ్బాపూర్, శ్రీరాములపల్లి, కుమ్మరిపల్లి, భానాలపల్లి గ్రామాల శివారులోని పంట పొలాలకు వెళ్ళి వారు పంట రక్షణ కోసం చేల చుట్టు బైండింగ్ వైరు అమర్చి ఉంచగా అందరి రైతులకు అట్టి వైర్‌ను తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బైండింగ్ వైర్‌కు పంటను అడవి పందుల నుండి రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో కరెంట్ పెట్టడం వలన ఇటీవల జాకారంకు చెందిన ఒక మహిళ మరణించిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఎవరు కూడా కరెంట్ పెట్టవద్దని సూచించారు. అలా బైండింగ్ వైర్ అమర్చి ఉంచడం వలన వేరే వేటగాళ్లు కూడా కరెంట్ పెట్టే అవకాశం ఉన్నందున ఎవరి చేనులో కూడా బైండింగ్ వైర్ అమర్చవద్దని స్పష్టంగా చెప్పి ఎవరైన అమర్చితే వెంటనే తీసివేయాల్సిందిగా సూచించారు. అలాటే వేట కోసం ఎవరైనా కరెంట్ పెట్టినట్లు తెలిసిన, లేదా పంట రక్షణ నెపంతో ఎవరైనా కరెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మండలంలోని రాంగపేట గ్రామంలో కోయడి కృష్ణ ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలగందుల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం, బియ్యాన్ని అందించారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేస్, మాజీ ఉప సర్పంచ్ రవీందర్, ఉపాధ్యక్షుడు రాంబాబు, బూత్ అధ్యక్షుడు కుందనపెల్లి జానయ్య, సీనియర్ నాయకులు దేవేందర్, మామిడాల ప్రసాద్, రవి, సంపత్, ఎల్లాచారి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తిగౌడ్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పొట్టిగుట్ట తండాకు చెందిన మూడ దంజ్యదేవిల కుమార్తె పావనిసురేష్‌ల పెళ్లి వేడుకల్లో పీఏసీఎస్ డైరక్టర్ పెది కృష్ణమూర్తిగౌడ్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వారి వెంట మాజీ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అద్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహ, మండల సీనియర్ నాయకులు మాసంపెల్లి మహేందర్, తోటకూరి రమేష్, భూక్య మల్లేష్, శంకర్ నాయక్, రుద్రోజు చారి, సుడిగాలి నరేష్, కారుపోతుల నరేష్, తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988–90బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తమకు విద్యనేర్పి విజ్ఞానవంతులను చేసి తమ ఎదుగుదలకు కారణమైన గురువులకు పాదాభివంనదనం చేసి శాలువాలతో మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. 35 సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి మిత్రులను కలిసి వారి బాల్యస్మృతులను నెమరువేసుకుని ఆత్మీయ పలకరింపులతో రోజంతా గడిపారు. అనంతరం పాఠశాలకు సుమారు రూ.20వేల ఆర్థిక సహాయం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య, ఆనాటి గురువులు సత్యం, కంటమయ్య, బద్రుద్దీన్, తిరుమలయ్య, విద్యార్థులు బిక్షపతి, పూజారి రమాకాంత్, గందె రమేష్, యాదగిరి, ఏకాంబరం, ఐలయ్య, ఇందిర, స్వాతి,సదాలక్ష్మి , ఉమారాణి, లీలావతి, యాకలక్ష్మి , రజిత,సోమసుందర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని కలిసిన జిల్లా కమిటీ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :**ఇటీవల జరిగిన మహాసభలో నూతనంగా ఎన్నికైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లిని జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో జాన్‌వెస్లిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లిని కలిసిన వారిలో సిపిఎం జనగామ జిల్లా కమిటి సభ్యులో బూడిద గోపి, బోడ నరేందర్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కనకాచారి ఉన్నారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధన పనులకు ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)

వెంకట నర్సింహాచార్యులు, శ్రీకర్, రంగనాథ స్వామి పూజా కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈనెల 07వ తేదిన ఉ: 11:26 నిమిషాలకు ముగ్గు పోయుట, కూర్మ యంత్ర ప్రతిష్ట శంకు ప్రతిష్టలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి వాస్తు పూజలో పాల్గొని నవధాన్యాలు ముత్యం, పగడం, బంగారం, భక్తితో ఆధ్యాత్మిక భజనలు, పారాయణాలు చేసి సమర్పించడం జరుగుతుందన్నారు. భక్తుల అధిక సంఖ్యలోహాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరారు.

# రోడ్ల పనులు రద్దు చేయడం హేయమైన చర్య

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం సమయంలో మారుమూల తండా, గ్రామాలకు లింక్ రోడ్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిందని, సదరు పనులు బిఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తై కంకర పోసిన దశలో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎంఎల్‌ఎ ముందు చూపు లేకుండా ఒక విజన్ లేకుండా పనులను రద్దు చేయడం హేయమైన చర్య అని మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ లింక్ రోడ్ల పనులు నిలుపుదలతో తండాలు, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో 100 కిలోమీటర్ల మేర రోడ్ల పనులు నిలిచిపోయాయని, మెటల్ తేలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంకర తేలిన రోడ్లతో ప్రమాదాలు జరిగి గాయాల పాలవడం, మృత్యువాత పడ్డ సంఘటనలు ఇటీవల నియోజకవర్గంలో చూసామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని, అభివృద్ధి అనేది నిరంతరమైనది, రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య అన్నారు. పంచాయతీ ఎన్నికల పేరు కాంగ్రెస్ ప్రభుత్వం మొదలెట్టిన డ్రామాలు ప్రజలు పసిగట్టారని, గ్రామాల్లో, తండాల్లో రోడ్ల పనులను రద్దు చేసి ఏ మొహం పెట్టుకొని రేపు గ్రామాల్లో ఓట్లకు వస్తారో గ్రామ ప్రజలే తగిన బుద్ది చెబుతారన్నారు. రోడ్ల పనులు అర్థాంతరంగా ఆపేసి, నిధులు మళ్ళించి స్వంత కాంట్రాక్ట్ పనుల కోసం వాడుకుంటున్నారన్నారు. గ్రామాల్లోకి వచ్చి ఎంఎల్‌ఎ సమాధానం చెప్పాలని, గత ప్రభుత్వంలో పాకాల మున్నేరు వాగు మీద మూడు బ్రిడ్జిలు మంజూరు ఇచ్చి టెండర్లు పూరిత్తి చేస్తే కాంగ్రెస్ వచ్చాక మూడు తట్టల మట్టి కూడా తీయలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన గుగులోతు రామస్వామి నాయక్, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి , వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులతో ఆవిర్భావ వేడుకలు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా మల్లంపల్లి మండల పరిధిలో గల దేవనగర్ గ్రామంలోని ఉపాధిహామీ కార్మిక సిబ్బందికి గడ్డపారలు, పారలు, డబ్బాలు ఉచితంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొండం రవీందర్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సలుగు సంతోష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన కోడి హైమ వెంకన్నల కుమారుడు రాకేష్ యాదవ్ అక్షల వివాహ వేడుకలకు బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ఆదివారం ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఖానాపూర్ మండల బిజెపి అధ్యక్షులు రాధారపు అశోక్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బిజెవైఎం అధ్యక్షులు ఆకుల హేమంత్, మండల నాయకులు కలకోటి సహదేవ్, షేక్ ఖలీల్, లవన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# వేయి గొంతులు- లక్షల డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ను ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మాదిగల హక్కుల కోసం అందరూ కలిసికట్టుగా తరలిరావాలని ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంకిల్ల రాజు మాదిగ, ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేనిగరపు రవీందర్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి ఇసంపల్లి రమేష్ మాదిగ, ఎమ్మార్పీస్ మండల ఉపాధ్యక్షులు నందునూరి ప్రసాద్ మాదిగ, ఎమ్ఎస్‌పి జిల్లా నాయకులు ఇసంపల్లి ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీస్ మండల కార్యదర్శి కుమార్ మాదిగ, ఎమ్మార్పీస్ నాయకులు మాట్ల వెంకటేశ్వర్లు మాదిగ, మాట్ల రమేష్ మాదిగ, పుల్ల వినోద్ మాదిగ, పుల్ల శోభన్ మాదిగ, పుల్ల శ్రీను మాదిగ, మాట్ల ఐలయ్య మాదిగ, పుల్ల రామస్వామి మాదిగ, ఇసంపల్లి రవీందర్ మాదిగ, దాసరి రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వర్గానికి మొండిచేయి

## బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యువరాజు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** 2025–26 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి మొండి చేయి చూపిందని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావడానికి అనేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాల్సిన తరుణంలో ఆ దిశగా బడ్జెట్లో కేటాయింపులు, కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికే ఉన్న భవన నిర్మాణ కార్మిక 1996 చట్టంలో అనేక సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు లేక నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులు లబ్ధి పొందలేకపోతున్నారన్నారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లుగా ఉన్న ఐసిడిఎస్, ఎన్ఆర్ఐఐఎం, సర్వశిక్ష అభియాన్‌లలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు కూడా నిధులు కేటాయించలేదని ఫలితంగా పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం లాంటి కనీస సౌకర్యాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడ్ లకు ఊతం ఇచ్చే విధంగా కార్పొరేట్ శక్తులకు మరోసారి మోడీ ప్రభుత్వం అండగా నిలబడ్డదని దుయ్యబట్టరు. ఉద్యోగ కార్మికులు సంఘటితమై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# మృతుల కుటుంబాలను నర్సింహారెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆదివారం హసన్‌పర్తి మండలం గంటూర్‌పల్లె గ్రామంలో తోకల లక్ష్మారెడ్డి చిన్నమ్మ రేవూరి సుగుణమ్మ, గంటా రణధీర్‌రెడ్డి తండ్రి గంటా లింగారెడ్డి, హసన్‌పర్తికి చెందిన గొర్రె కిరణ్ తండ్రి గొర్రె సారయ్య దశ దినకర్మలో, బీజేపీ సీనియర్ నాయకుడు మారపల్లి రాంచందర్ తల్లి మృతిచెందిన విషయం తెలుసుకొని మృతుల కుటుంబాలను హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగి లి వెంకట్రాం నర్సింహారెడ్డి తోపాటు సొసైటీ ఛైర్మన్ బిల్లా ఉదయ్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ తోకల లక్ష్మారెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసీ వెంకన్న, మడిపల్లి మదన్‌గౌడ్, జోరుక పూల, సౌరం సుధాకర్, జాను రవి, పుల్ల రవి, బల్సుకూరి శ్రీను, కొయ్యడ సునీల్, బత్తుల స్వాతి, రాం రెడ్డి, జగన్‌రెడ్డి, సంతోష్, గంటూర్‌పల్లె గ్రామాధ్యక్షుడు చాణిక్యరెడ్డి, కొయ్యడ దేవరాజు, సౌరం సాంబయ్య, భగత్, సురేందర్, చరణ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి గుండు సున్న



**ప్రజాపక్షం / నర్సంపేట :** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర ప్రస్తావన రాకపోవడం అన్యాయమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడే బిజెపి నాయకులకు తెలంగాణ ప్రజలు గుర్తుకు వస్తారా, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలను ఇచ్చిన తెలంగాణకు మీరు ఇచ్చే బహుమతి ఇదేనా ఆయన విమర్శించారు. తెలంగాణలో బిజెపి పార్టీ పూర్తిగా వైఫల్యం చెందింది అనడానికి 20252026 బడ్జెట్ నిదర్శనమని, చీటికిమాటికి ప్రెస్ మీట్ లు పెట్టె బి ఆర్ ఎస్ నాయకులు 2025 2026 బడ్జెట్ పై స్పందించకపోవడం చూస్తుంటే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అని తెలంగాణ ప్రజలు గుర్తించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

# యువత క్రీడలపై దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** యువత క్రీడలపై దృష్టి సారించాలని మాజీ జడ్పీటీసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. మండలం మైలారం లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకు వారిలో సమైక్యత భావాన్ని పెంపొదించడానికి ఈ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, ఉప్పుగల్ల శ్రీనివాస్, పరుపాటి రాజిరెడ్డి, సంకినేని ఎల్ల స్వామి, ఎండి అశ్రాఫ్ పాషా, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** వసంత పంచమి పురస్కరించుకొని నేడు టేడు శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసం, సరస్వతి పూజ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మియాపురం హరీష్ తెలిపారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజలు పురోహితులతో నిర్వహించబడతాయని ఈ కార్యక్రమానికి చిన్న పిల్లలతో పాటు తల్లిదండ్రులు, అన్ని గ్రామాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# అర్ధ శాతాబ్దం... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ లోని జెపిఎన్ రోడ్ మహాబూబియా హై స్కూల్ లో 197475 సంవత్సరం లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మడికొండ కరిష్మా ఫంక్షన్ హాల్ లో కుటుంబ సభ్యులతో కలుసుకొని ఆనందాన్ని పంచుకొన్నారు. పదవ తరగతి 50 ఏళ్ల క్రితం పూర్తి చేసుకొని ఈరోజు దాదాపు 50 మంది విద్యార్థులు కలుసుకోవడం, ఇద్దరు ఉపాధ్యాయులను సన్మానం చేయడం సంతోషంగ ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, పాషా, విద్యార్థులు డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా, దేవేందర్ రెడ్డి , నాగేశ్వరావు, నాగేంద్ర బాబు, వెంకట స్వామి, భవాని శంకర్, వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు..

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఇరుకుల శ్రీనివాస్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ ఆదేశానుసారం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా ఇరుకుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం కార్యదర్శి గంగిశెట్టి అనూజ, ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్, జిల్లా యూత్ అధ్యక్షులు గజ్జి సంతోష్‌కుమార్, వాసవి సేవాదల్ జిల్లా అధ్యక్షులు నాగమల్ల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రపతికి సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:**
భారతదేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ రాష్ట్రపతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రపతి ఒక ఆదివాసి మహిళను వారి అనుచిత వ్యాఖ్యలతో మనోవేదనకు గురి చేసినందుకుగాను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయవలసిందిగా భారతదేశ అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిని అవమానపరిచే విధంగా మాట్లాడిన సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి భారత దేశ పౌరసత్వాన్ని వెంటనే రద్దు చేయాలని, ఈ విషయాన్ని అత్యున్నంత న్యాయస్థానం సుమోటాగా స్వీకరించి తగు విచారణ జరిపించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న కాలంలో ఇలాంటివి ఎవరు చేయకుండా ఉండేలా శిక్ష విధించాలని చాలని మండల భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పొట్లపెల్లిలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం / హుస్నాబాద్ 02 :** సిద్దిపేట జిల్లా జడ్జి సాయిరమాదేవి దంపతులు అదివారం హుస్నాబాద్ మండల పొట్లపెలి గ్రామంలోని స్వయంభూ రాజారాజేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ అధికారులు అర్చకులు జడ్జి కి పూర్వకుంభమేలాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజ అనంతరం జడ్జికి తీర్థప్రసాదములు అందజేసి రాజారాజేశ్వరుని చిత్రపఠం బహుకరించి దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు.

## శ్రీబాలానగర వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా ధ్వజారోహణం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** నగరంలోని శ్రీ బాలానగర వెంకటేశ్వరస్వామి దేవాయలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం సుప్రభాత సేవ అనంతరం యాగశాల ప్రవేశంతో మూల మంత్ర హోమం, ధ్వజారోహనం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద, తదియారాధన అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

సాయం శేష వాహన సేవలో స్వామివారు ఆలయ నాలుగుమాడ వీధుల్లో విహరించారు. కుమారి దివిజ బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన, నిత్య హవన పూర్ణాహుతి, తీర్థ ప్రసాద్ గోష్టి కార్యక్రమాల్లో సేవా సమితుల సభ్యులు, ఆలయ మహిళా మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆలయ ఈవో ఎలపాటి రత్నాకర్‌రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు తెలిపారు.

## డప్పుల పంపిణీ చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎస్సీ వర్గీకరణకోసం వేయి గొంతుకలు లక్ష డప్పుల ప్రదర్శనలో భాగంగా ఎంఆర్‌పీఎస్ నాయకులకు స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య డప్పులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఆర్థిక సహకారంతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి డప్పు కళాకారులకు డప్పులు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనె 7వ తేదీన హైధరాబాద్‌లో నిర్వహిస్తున్న వేయి గొంతుకలు లక్ష డప్పులు ప్రదర్శన విజయవంతం చేయడం కోసం ఎంఆర్‌పీఎస్ నాయకులు, ఇతర నాయకులు బయల్దేరి వెళ్లారన్నారు.



అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ఖానాపూర్:**
మండలంలోని బుధరావుపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడి వెంకన్న హైమ దంపతుల కుమారుడు రాకేష్ యాదవ్ అక్షయల వివాహానికి మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం ముఖ్య అతిధిగా హాజరై



నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్, రామస్వామి నాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన గుడెల్లి రమ రాజయ్య దంపతుల కూతురు అఖిల శ్రావణ్ ల వివాహానికి, పంగిడిపల్లి గ్రామానికి చెందిన బండారి మల్లయ్య సౌందర్య దంపతుల కూతురు వివాహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, జిల్లా నాయకుడు కత్తి సంపత్ గౌడ్, టేడ్ టౌన్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మండల ఉపాధ్యక్షుడు మోతే రాజమౌళి, వంగ నరేష్, వెల్లంపల్లి మాజీ ఉపసర్పంచ్ కూర వెంకట రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎలబోయిన రాజేందర్, చింతలపల్లి స్వామి రావు, బినవేని శ్రీనివాస్, ఆరెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పంగా వ్యక్తి హత్య

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం టిక్యదేవమ్మగూడ పంచాయతీ పరిధిలోని సామ్యతండాలో ఓ వ్యక్తి అనుమానస్పదంగా దారుణంగా హత్యకు గురయ్యాడు.



ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన మదన్‌లాల్ (40) అనే వ్యక్తి తన తల్లిదండ్రులు గతంలో మృతిచెందగా తన భార్యతో గొడవ జరగడంతో మదన్‌లాల్ ఇంట్లో కొన్ని రోజులుగా ఒంటరిగా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి తన ఇంట్లో గుర్తుతెలియని దుండగులు మదన్‌లాల్‌ను హత్యచేసి వెళ్లగా ఆదివారం సాయంత్రం డోర్లు తెరిచి ఉండడంతో తండాప్రజలు వెళ్లి చూశారు. దీంతో మదన్‌లాల్ రక్తపు మడుగులో మృతిచెంది ఉండగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. తూప్రాన్ సీఐ రంగకృష్ణ, ఎస్సై మదుకర్‌రెడ్డిలు తన సిబ్బందితో వచ్చి పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌తో పాటు క్లూస్ టీం సిబ్బంది వచ్చి పలు ఆదారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఏ.శరత్



**ప్రజాపక్షం/నర్సాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద గిరిజన విద్యార్థుల కోసం రాష్ట్రంలో అనేక గిరిజన గురుకుల సంక్షేమ కళాశాలలను నిర్మించి వారికి మంచి విద్యను అందించి దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని గిరిజన గురుకుల సంక్షేమ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ప్రతి క్షణాని సద్వినియోగం చేసుకొని, విద్యార్థి దశలో బంగారు భవిష్యత్తు వైపు బాటలు వేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టరే శరత్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని అల్లూరి సీతా రామరాజు గిరిజన గురుకుల కళాశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలో కష్టపడి చదివి కళాశాలలకు అటు తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతిక్షణం సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాల తో పాటు మంచి భవిష్యత్తు ను సంపాదించుకోవచ్చు అన్నారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయి, విద్యార్థుల తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ ను అడగగా ఆయన వెంటనే స్పందించి ఆరో ఓ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఓఎస్‌డిడి శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జోన్ ఆర్‌సి గంగారాం నాయక్, సిఓఏ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ రాయి, వైస్ ప్రిన్సిపాల్ బలోజి కృష్ణ, కిషోర్, టిడిపి ఈటి కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళకల్‌లో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వర్గంటి మురళి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వర్గంటి మురళి ఆధ్వర్యంలో ఆదివారం నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని నియమించారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా పెద్దింటి ధర్మేష్, ఉపాధ్యక్షులు ఎర్ర సదానంద్, పూర్ణ స్వామి, జనరల్ సెక్రెటరీ కర్రీ నాగభూషణం, క్యాషియర్ వర్గంటి ప్రభాకర్, ఆర్గనైజర్లు పవన్, శేఖర్, నరసింహ, ఆంజనేయులు, రాజు లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఈనెల 7న జరిగే లక్ష డబ్బులు 1000 గొంతుల సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, మేడ్చల్ రామస్వామి, నందు, అంజి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరికిబండ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



## బిఆర్ఎస్ నాయకులు మంచ శ్రీరామ్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని పరికిబండ, తుపాకులపల్లి గ్రామానికి చెందిన రావుల ఈశ్వరమ్మ, తూముకుంట ఎల్లమ్మ, పెగూడ రాజు, కర్కల నరేందర్ రెడ్డి, బౌరంపేట కృష్ణ, ఏషం స్వరూప లు ఇటీవల కొంతకాలం క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన 6 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు బిఆర్ఎస్ నాయకులు మంచ శ్రీరామ్ అందజేశారు. ఈ కార్యక్రమములో నాయకులు బొల్లాబోయిన నర్సింలు, ఆంజనేయులు, మల్లేష్, రాములు, రమేష్, మహేష్, భగవాన్, అశోక్, యెల్లం, శ్రీరామ్, ప్రవీణ్, మహేష్, ప్రభాకర్, వెంకటేష్, రాజమల్లయ్య, ప్రభాస్, శ్రీశైలం, నాగరాజు, శ్రీకాంత్, రమేష్, వినోద్, సిద్ధిరాములు, స్వామి, ప్రవీణ్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి

*** కాంగ్రెస్ సంక్షేమ పథకాలను గడప,గడపకు ప్రచారం చేయాలి**

**- టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్**



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బొమ్మమహేశ్‌ను సిద్దిపేట కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసిఘనంగా సన్మానించారు. సిద్దిపేటకుచెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపికృష్ణ తో కాంగ్రెస్ నాయకులు పుష్ప గుచ్చం అందచే సి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో మార్పు మొదలైందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేరేలా నాయకలు,కార్యకర్తలు కృషిచేయాలన్నారు. సిద్దిపేట అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతికార్యకర్తకు తగిన గుర్తింపు నిస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏవరు అధైర్యపడవద్దన్నారు. త్వరలోనే సిద్దిపేటకు వస్తానన్నారు. సిద్దిపేటలో బిఆర్ఎస్ నేతలు చేసిన అవినీతిని వెలుగుతీయాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా పనిచేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరుగ్యారంటీలను ప్రజలకు వివరించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషిచేయాలన్నారు. సిద్దిపేట జిల్లా పరిషత్, మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు వాహెబ్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పవన్, మండల అధ్యక్షుడు కరుణకర్, ఎన్ఎస్‌యుఐ రసోత్, సందీప్, సాయి ప్రతాప్, అరవింద్, నరేష్, ఆసీప్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తె మెట్టెలు అందజేసిన నవీన్‌గుప్తా



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మం డలం శబాష్‌పల్లి గ్రామానికి చెందిన గుండె సునీతా కూతురు భవాని వివాహానికి శి వ్వంపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా పుస్తె మెట్టెలు అం దజేయగా గ్రామకమిటి అధ్యక్షులు సత్యనారాయణ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యగారి యాదగిరి, అయ్యగారి ప్రశాంత్, అయ్య గారి నర్సింలు, గంట నర్సింలు, వినోద్, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యాదవసంఘానికి రూ. 20వేల విరాళం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మం డలం పాంబండ గ్రామంలో ఈ నెల 23న నిర్వహించే శ్రీమల్లికార్జునస్వామి జాతరకు యాదవసంఘం సభ్యులకు పీఏసీఎస్ ఛైర్మ న్ వెంకటరాంరెడ్డి రూ. 20వేలను విరా ళంగా అందజేశారు. అనంతరం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పోతులబొగుడ గ్రామంలో రూ. 15వేలు విలువ చేసే క్రికెట్ కిట్టును గ్రామ క్రీడాకా రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ప్ర వీన్, భాను, శ్రీధర్, కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు మంద ప్రవీణ్, నర్సింలు, భిక్ష పతి, గద్ద వెంకటేశ్, పాంబండ గ్రామస్థులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో శ్రీ విద్యా విద్యార్థిని సత్తా

## ప్రథమ ర్యాంక్ సాధించిన శ్రీజ



**ప్రజాపక్షం/పాపన్నపేట:** రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్నపేట శ్రీ విద్య స్కూల్ విద్యార్థిని ప్రథమ ర్యాంక్ సాధించింది. హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఇందులో 600 పాఠశాలకు చెందిన 780 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నారు. స్టార్ జూనియర్ క్యాటగిరిలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 71 పాఠశాలలు 142 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా శ్రీ విద్యా పాఠశాల విద్యార్థిని శ్రీజ మొదటి ర్యాంక్ సాధించింది. అలాగే జూనియర్ లెవెల్ పరీక్షలో షి జ తనహి, సీనియర్ లెవెల్ లో అప్ష, రాష్ట్ర స్థాయి పరీక్షలో పాల్గొనగా వారు కన్సలేషన్ బహుమతి సాధించారు. రాష్ట్ర స్థాయి లో జరిగిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ర్యాంక్ సాధించిన శ్రీజ ను పాఠశాల ప్రినిపల్ రవీందర్ గుప్తా తో కరస్పాండెంట్ నీరలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు స్రవంతి, ప్రియాంక, దుర్గ, ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.

# మాదిగ మహా సభను విజయవంతం చేయాలి..

## -ఎమ్మార్పీస్ మండలాధ్యక్షులు వడ్లూరి పర్శరాములు



**బెజ్జంకి:**ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు అనే నినాదంతో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ మహ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు వడ్లూరి పర్శరాములు కోరారు.ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి మహ సభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా హైదారాబాద్‌లో నిర్వహించే మహ సభకు మండలంలోని మాదిగలు,ఉప కులాలు మేధావులు,యువతి యువకులు అధిక సంఖ్యలో హజరై పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూమయ్య,శంకర్,రాజు, ఆనంద్,చంద్రయ్య,రాజు,బాలయ్య,అంతయ్య,శ్రీనివాస్,ప్రభాకర్,సుదర్శన్,వివిధ గ్రామా శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణ వర్తక సంఘం అధ్యక్షునిగా బాలకిష్టయ్య

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణ కిరాణ వర్తక సంఘం అధ్యక్షునిగా బెజగం బాలకిష్టయ్య కార్యదర్శిగా వడ్డెపల్లి నారయణ ను అ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొగా వీరితో పాటు 28 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బెజగం బాలకిష్టయ్య మాట్లాడుతూ గత 22 ఏళ్లుగా 11 పర్యాయాయాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మీరు కల్పించిన ఈ అవకాశంను వమ్ము చేయకుండ సంఘ అభివృద్ధికి మీ అందరి సహకారంతో మరింత కృషి చెస్తాన్ని అన్నారు. అలాగే నా పదవి కాలంలో 45 లక్షలతో వైకుంతదామం ఏర్పటు చేశామని ప్రతి ఏటా అషాడ మాసంలో సంఘ సభ్యుల తో వనబోజన కార్యక్రమాలను చేపట్టి పలు దేవాలయాలను సందర్శంచడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గోన్నారు.

## వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న ఎంఎల్‌సి

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**జగిత్యాల జిల్లాలో పలు వివాహా శుభకార్యాలలో పట్టభద్రుల ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జగిత్యాల పట్టణం, సారంగపూర్, రాయికల్ తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహా వేడుకల్లో పాల్గొని వధూవరులను ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి ఆశీర్వదించారు. ఎంఎల్‌సి వెంట కాంగ్రెస్ నాయకులు గాజంగి నందయ్య, గాజుల రాజేంధర్, కొంద్ర రామచంద్రారెడ్డి, మాసర్ది రమేష్, సుభాష్, కమటాల శ్రీనివాస్, మాధవరెడ్డి, కమలాకర్‌రావు, రాజు ఉన్నారు

## ఫ్యామిలి రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎంఎల్‌సి

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి అన్విక ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కూడా మంచి రుచికరమైన ఫుడ్‌ను అందించడం కోసం ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ ప్రోపైటర్ నన్నవేని రాజుయాదవ్ , కాంగ్రెస్ నాయకులు మసర్ది రమేష్, చెర్పూరి సుభాష్, గుడిసె జితేంధర్ యాదవ్, సుధా నారాయణ, నాయకులు, కార్యకర్తలు అన్విక ఫ్యామిలీ రెస్టారెంట్ సిబ్బంది పాల్గొన్నారు

## క్రీడల వలన ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

### ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**క్రీడలు ఆడటం వలన ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్ మండలం కేంద్రంలో క్రికెట్ మ్యాచ్ రాయికల్ ప్రీమియర్ లీగ్‌లో ముఖ్యఅతిథిగా పట్టభద్రుల ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి పాల్గొని టాస్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ ,ప్రజాప్రతినిధులమధ్యజరిగినఫ్రెండ్లి మ్యాచ్‌లో విజేతలుగా నిలిచిన ప్రెస్ క్లబ్ మిత్రులకుఎంఎల్‌సిట్రోపిఅందజేశారు.ఈసందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక సామాజిక ప్రయోజనాలు అం దిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలు నిర్వహించినఆర్గనైజర్లనుజీవన్‌రెడ్డిఅభినందించారు

## విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో విధ్యార్థులకు ఆదివారం సరస్వతి దేవాలయం బాసర క్షేత్రానికి సందర్శనార్ధం విజ్ఞాన విహారయాత్రకు మూడు బస్సులలో 100 మంది విధ్యార్థులు కరీంనగర్ నుంచి బయలుదేరారు. వారి వెంట ఏఎస్‌డబ్ల్యూవో తిరుపతి, 13 మంది హెచ్‌డబ్ల్యూవోలు, 12 మంది నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు. విధ్యార్థులు చదువుతో పాటు టూరిజం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు ఎస్.నాగార్జున, యూత్ ఆఫీసర్ ఎం.వెంకట్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిర్లా పాఠశాలలో బి సాట్ స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహణ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం బిసాట్ 2025 స్కాలర్‌షిప్ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ పరీక్షకు దాదాపు 400 మంది విధ్యార్థినీ విధ్యార్థులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ స్కాలర్‌షిప్ పరీక్ష చిన్నారుల ప్రతిభను గుర్తించి వారికి విద్యా సహాయం ఇవ్వడం లక్ష్యంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బబిత విశ్వనాథన్ మాట్లాడుతూ విద్యా నైపుణ్యం, సంపూర్ణ అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ పరీక్షలకు విధ్యార్థులతో పాటు తల్లిదండ్రులు హాజరై ఇలాంటి పరీక్షలు నిర్వహించడం నేటి బాలబాలికలకు ఉపయోగకరమని కొనియాడారు. ఉపాధ్యాయులందరూ పాల్గొనగా దిగ్విజయంగా ముగిసింది.

## 'ప్యాక్స్' వ్యవహారాలపై విచారణ



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** కథలాపూర్ మండలంలోని గంబీర్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వ్యవహారాల పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ తెలిపారు. సంఘం అధ్యక్షుడు పెట్రోల్ బంక్ ఏర్పాటు కు సంబంధించి భూమి కొనుగోలు పై సంఘ సభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సంఘాన్ని ఆదివారం నాడు జిల్లా సహకార అధికారి గంబీరుపూర్ సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ పరిధి లో పెట్రోల్ బంక్ ఏర్పాటు కు సంబంధించి భూమి కొనుగోలు కు సంబంధించిన అనుమతులను వెంటనే రద్దు చేశామని చెప్పారు. అదే విధంగా ఈ వ్యవహారానికి సంబంధించి సంఘం అధ్యక్షుని కు చెల్లించిన మొత్తాన్ని తిరిగి వసూలు చేస్తామన్నారు. అదేవిధంగా సంఘం పరిధి లో ఎరువుల విక్రయాలను వెంటనే ప్రారభించాలని సంఘం కార్యదర్శి నిడిసిఒఆదేశించారు. పాలకవర్గం వ్యవహారాల పై విచారణ చేస్తామని, రైతులు ఆందోళన విరమించాలని సూచించారు.డిసిఒ సూచనల మేరకు రైతులు తమ ఆందోళన విరమించారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఈ అంశం పై విచారణ జరపాలని జిల్లా సహకార అధికారి కి సూచించారు.

## ఉచిత పశు వైద్యశిబిరం ప్రారంభం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని చెల్ గల్ గ్రామంలో శనివారం రోజున పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.లక్ష్మి మనోహర్ మరియు సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ ప్రారంభించారు. ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో సుమారు 105 పశువులకు చూసి పరీక్షలు, గర్భకోశ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందించినట్లు డాక్టర్ లక్ష్మి మనోహర్, డాక్టర్ బోనగిరి నరేష్ తెలియజేశారు. దూడలకు నట్టల నివారణ మందులు, విటమిన్ ఏ ఇంజెక్షన్లు ఇచ్చినట్లు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.లక్ష్మి మనోహర్ మాట్లాడుతూ పాడి రైతులకు పశు పోషణ, పశుగ్రాశ పెంపకం ఉపయోగాలు, ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. పాడి రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పశుపోషణలో సమీకృత దాణా అందించి పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి, సహాయక సిబ్బంది లైవ్ స్టాక్ అసిస్టెంట్లు రవీందర్, నాగేందర్ రెడ్డి, వెటరినరీ అసిస్టెంట్ రమేష్, కార్యాలయం సహాయకులు అహ్మద్, అనిల్, రైతులు పాల్గొన్నారు.

## 'వెయ్యి గొంతులు- లక్ష డప్పులు' మహాకళా ప్రదర్శన



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాకళా ప్రదర్శన పోస్టర్‌ను ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఇల్లందకుంట మండల ఇంచార్జి ఎర్ర ఆదిత్య ఆద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఆవిష్కరించారు. రాష్ట్ర కో ఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి రామంచ భరత్ హాజరై మాట్లాడారు. సుప్రీం కోర్టు ఎస్‌సివర్గీకరణకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వాలుఎబిసిడి వర్గీకరణ అమలు చేసుకోవచ్చని తీర్పునిస్తే మాల సామాజిక వర్గంలో ఉన్న సంపన్నులు సుప్రీం కోర్టు తీర్పును రద్దు చేయాలని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సభలు సమావేశాలతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించారని, అందుకు నిరసనగా ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు శనిగరపు సంపత్, మేకల యాదగిరి, పోడేటి అనిల్, జీడి సదానందం, పుల్ల సతీష్ కుమార్, రేణిగుంట్ల తారక రామారావు, రామ్, శివ తదితరులున్నారు.

## నల్ల పోచమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ఎడపల్లిః**ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం నల్ల పోచమ్మ గుడి నిర్మాణానికి గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు. గ్రామ మాజీ జడ్పీటీసీ జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ రజిత యాదవ్ పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోల మల్కారెడ్డి, జనగాం మోహన్ రెడ్డి, బంజ కామప్ప, ఆత్మల శ్రీనివాస్, బొబ్బిలి శ్రీనివాస్, ఎల్లయ్య యాదవ్, ఆనంద్ రెడ్డి, జక్కల్లి నాగేష్, గెంటె పెద్ద మల్కన్న, కట్కం సుధాకర్ రవీందర్ రెడ్డి, ఊరడి దేవిదాస్, గ్రామ పురోహితులు మహేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడుసుభాష్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కుందూరు నర్సవ్వ అనారోగ్యం తో చికిత్స పొందగా ఆమెకు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్థిక సాయం అందించారు.నర్సవ్వ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న వేముల సుభాష్ ఆదివారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్,బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, పోచమ్మ ఆలయ కమిటీ చేర్మెన్ మసర్తి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీడీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కొక్కుల శాంత

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన కొక్కుల శాంత బీడీ ఫెడరేషన్(ఏఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యాక్షురాలుగా ఎన్నికయ్యారు. గత నెలలో 30, 31 వ తేదిన జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగిన రాష్ట్ర రెండవ మహాసభల సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, కోశాధికారి ముక్రం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కొక్కుల శాంతను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బిడి కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తానని తెలిపారు. మల్యాలలోని బిడి కార్మికులు శాంత నియమాకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పరామర్శ...

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఇటీవలే అనారోగ్య కారణంతో బీర్‌పూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ చనిపోవడంతో ఆదివారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి మాజీ ఆలయ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు బీర్‌పూర్‌లోని బైరవేణి ఆంజనేయుల వారి కుమారులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆంజనేయులతో ఉన్న సంబంధాలను ఆయన చేసినసేవలను అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు గుడిసె జితెంధర్‌యాదవ్, మసర్ది రమేష్, మోత్కురి ప్రసాద్‌గౌడ్, బదినేపల్లి శంకర్, నేరెళ్ల సుమన్‌గౌడ్, సాగి సత్యంరావుపాల్గొన్నారు

## 'లక్ష డప్పులు- వెయ్యి గొంతులు' కరపత్ర ఆవిష్కరణ..



**ప్రజాపక్షం/వెల్గటూర్:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి వివేకనంద చౌరస్తాలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకినపల్లి సతీష్ ఉమ్మడి మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాందకృష్ణ మాదిగ అన్న పిలుపు మేరకు హైదరాబాద్ ఎల్‌బి స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు మాదిగల మహా భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, మండల కార్యదర్శి బోయిని ప్రశాంత్, అంబారీపేట గ్రామ శాఖ అధ్యక్షులు అరెల్లి అనిల్, నవీన్, రాజేంధర్, శ్రీనివాస్, సాయి, కార్తీక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్:** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. కాగజ్ నగర్ మండలం నజ్రూల్ నగర్ లోని వేదమందిర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి వెంకటలక్ష్మి, చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి, లయన్స్ క్లబ్ సహకారంతో గత 9 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి హాస్పిటల్లో 10 వేలకు పైగా కంటి ఆపరేషన్లు చేయించి వృద్ధులకు అండగా నిలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో ప్రతీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచిత కంటి శిబిరంలో అవసరమైన వారికి సొసైటి ఖర్చులతో రవాణా, భోజన సదుపాయం కల్పించి ఆపరేషన్లకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ కాళిదాస్ మండల్, డైరెక్టర్ హరిదాస్ సర్దార్, ఠాగూర్ రాయ్, బిస్వాస్, అభింద్రనాథ్ మండల్, మహానంద మండల్, రన్వీర్ అమిత్ బిస్వాస్, రాకేష్, డాక్టర్ శ్రీనాథ్, యస్వంత్, సీమా సర్కార్ గోపి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ సభ్యులు మార్కండేయ జయంతిని ప్రతి సంవత్సరం లాగే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ మార్కండేయ జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటామని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని భగవంతుని కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మాజీ ఎంపీటీసీ సాయన్న,నాగేష్ దర్మపురి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో మహిళలు గ్రామ దేవ దేవతలకు చలి బోనాలు సమర్పించారు మహిళలు శనివారం రాత్రి బోనం వండి మరుసటి రోజు ఉదయం చలి బోనాలను పోచమ్మ,మహాలక్ష్మి గజ్జలమ్మ,అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో సమర్పించడం ఆనవాయితీగా సమర్పిస్తారు.గ్రామంలోని ప్రజలు పిల్లలు పాడి పంటలతో పాటు సుఖ సంతోషాలతో తులతూగాలని మహిళలు గ్రామ దేవతలకు ప్రతి ఏటా బోనాలు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తారు.ఆదివారం మహిళలతో ఆలయాలు కిటకిటలాడాయి.

## ఈ నెల 16న శ్రీ సరస్వతి విద్యాపీఠం మహా సమ్మేళనం



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** శ్రీ సరస్వతీ విద్యా పీఠంలో పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సమ్మేళన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 16 ఆదివారం జరిగే పూర్వ విద్యార్థుల మహా సమ్మేళన కార్యక్రమంలో 1979 పాఠశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు చదివిన విద్యార్థులతో పాటు విద్యాపీఠంలోని ఇతర శిశుమందిర్ లో చదివి ప్రస్తుతం ఆసిఫాబాద్‌లో నివసిస్తున్న వారు సైతం పాల్గొనవచ్చని నిర్వాహణ కమిటీ పేర్కొన్నారు. అదేవిధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే పూర్వ విద్యార్థులు, ఆచార్యులకు పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నిర్వాహక కమిటీ అధ్యక్షుడు గద్దెలపల్లి వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి పుల్లూరి సంతోష్, కృపాల్, వెంకట రమణ, నాగుల శ్రీనివాస్, కొడిపాక వేణుగోపాల్, కొండ శశాంక్, ప్రదీప్, మెంగ్రె రాహుల్, రఘువీర్, సాయికిరణ్, రాపర్తి ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## సంకల్పంతో విద్యార్థులు విజయాన్ని సాధించాలి



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** కాగజ్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ జయసింహ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందిస్తూ సంకల్పబలం, కష్టపడి పనిచేసే విధానం, విజయం సాధించే మార్గాలు వివరించారు. కలలు గన్నవారే శిఖరాలు చేరగలరని, విద్యార్థులు తమ భవిష్యత్తును డ్రీమ్ చార్ట్ ద్వారా రూపొందించుకోవాలని, స్వప్నాలను నిజం చేసుకోవడానికి లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ, పట్టుదల, నిరంతరంగా కృషి చేయడం అవసరమని చెప్పారు.
జీరో నుంచి హీరోలుగా ఎదిగిన ప్రముఖుల ఉదాహరణలు పేర్కొంటూ, సంకల్పిస్తే సాధించలేనిది లేదని స్పష్టం చేశారు. మెమరీ గేమ్‌తో విద్యార్థుల్లో ఉత్సాహం కలుగుతుందని, విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెంచుకునే చిట్కాలు నేర్పించడంతో పాటు, నంబర్ మెమరీ గేమ్ ఆడించి వారిలో ఉత్సాహం నింపారు. విద్యార్థులు ఆటలో ఉత్సాహంగా పాల్గొని ప్రేరణ పొందారు. విజయం సాధించాలంటే ప్రణాళిక అవసరమని, ఒక సాధారణ ప్రయాణానికే మనం ప్రణాళికలు వేసుకుంటాం, మరి జీవిత ప్రయాణానికి ఎందుకు వేయకూడదు అంటూ విద్యార్థులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఒక యోధుడిలా ధైర్యంగా ముందుకు సాగితే విజయం ఖాయమని, విజయమే మీ లక్ష్యంగా ఉండాలని ఆయన ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సురవర్ధన్, డైరెక్టర్లు జియా ఉల్ హక్, వేద ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ పోతే ఆందోళన వద్దు




**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్ :** సెల్ పోయినా, చోరికి గురైనా ఆందోళన చెందవద్దని, సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని ఈస్‌గాం ఎస్ఐ మహేందర్ అన్నారు. కాగజ్ నగర్ మండలం ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న ఫోన్లు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా కనుకొని సంబంధిత వ్యక్తులకు అప్పగించినట్లు తెలిపారు. మండలంలోని అందవెల్లి గ్రామానికి చెందిన తిరుపతి వన్ ప్లస్ మొబైల్, కాగజ్ నగర్ కు చెందిన ఆసిఫ్ వివో మొబైల్ పోవడం వల్ల ఈస్ గాం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోయినా, చోరికి గురైనా ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటీవల పోయిన, చోరికి గురైన ఫోన్లను రికవరి చేయడంలో ప్రతిభ కనబర్చిన ఏఎస్ఐ హీరామన్, కానిస్టేబుల్ నయీంలను ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు. ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు

## బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన కార్పొరేషన్ చైర్మన్



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీం పేట్ గ్రామంలో వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేయనున్న బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు ఆదివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వర మహారాజ్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే మనము ఆయనకిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఉద్దెర హన్మాండ్లు, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, హన్మాండ్లు, నారాయణ రెడ్డి, గంగాధర్, శంభులింగం, దేవేందర్, పరమేశ్వర్, లింగం, లింగాయత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన నిరుపేద మహిళకు నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/ దండేపల్లి :** దండేపల్లి మండల కర్ణపేట నాయకపోడ్ కాలనీకి చెందిన మార్నెని మంజుల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని, ఈ విషయాన్ని కర్ణాపేట తాజా మాజీ సర్పంచ్ రాజేశ్వరి అమ్మ ఫౌండేషన్ కు సమాచారాన్ని అందించడం తో అమ్మ ఫౌండేషన్ సభ్యులు దాతల ద్వారా సేకరించిన డబ్బులతో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆదివారం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశాసారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కట్ట వెంకటేష్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెన్నవేణి బానుప్రసాద్, అల్లంల కుమార స్వామి, మాజీ సర్పంచ్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు బోనాలు



**ప్రజాపక్షం/సోన్ :** సోన్ మండలంలోని అన్ని గ్రామాలలోని గ్రామ దేవతల ఆలయాల వద్ద మహిళలు చిన్న పిల్లలతో కోలాహలం నెలకొంది ఆదివారం ఘనంగా బోనాలు సమర్పించారు.ప్రతి ఏడాది దేవతలను శాంతింప చేయుటకు బోనాలు సమర్పించడం ఆచారం.పిల్లాపాపల్ని,పాడిపంటలను చల్లంగా చూడాలని మొక్కులు మొక్కుకొని ధూప దీప నైవేద్యాలతో,పసుపు కుంకుమలతో బోనాలు సమర్పించారు

## విద్యుత్ తీగలు తగిలి పాలేరు మృతి

**ప్రజాపక్షం/బోథ్ :**బోథ్ మండలం పిప్పల్‌ధరి గ్రామంలో ఆదివారం ఉదయం పంట చేనులో మేస్రం కృష్ణ (22) అనే యువకుడు పంట పొలంలో విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. ఇందుకు సంబంధించి మృతుని తండ్రి యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తన కుమారుడు పిప్పల్‌దరి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కు పాలెరుగా పని చేస్తున్నాడని అయితే ఆదివారం ఉదయం పంట చేనుకు వెళ్ళగా శనగ పంటకు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి షాక్ కు గురై అక్కడికక్కడే మరణించాడని పేర్కొన్నారు. కాగా సంఘటనా స్థలాన్ని ఇంచార్జి సిఐ కరుణాకర్, ఎస్ఐ ఎల్. ప్రవీణ్ కుమార్ లు సందర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న పార్టీ నాయకులు

## రిజర్వేషన్లు రావడమే ఆలస్యం



ప్రజాపక్షం / నందిపేట్ :తొందరలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తుండడంతో గ్రామాలలోని అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. బిసి రిజర్వేషన్ రావడమే ఆలస్యం. సర్పంచ్‌ల పదవి కాలం గడచిపోయి సంవత్సరం కావస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు రావలసిన నిదులు ఆగిపోయాయి. దీంతో గ్రామాభివృద్ధి కుంటుపడుతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత తొందరలో సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటుంది. అందుకే బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటీపడుతున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలు తమకే ఉంటాయని కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు తమ ఎమ్మెల్యే సహకారం ఉంటుందని వారు భావిస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వ హయాంలో ఆసరా పింఛన్లు, రైతు బంధు, వరి కొనుగోలు కేంద్రాలు వంటి పలు పథకాలు అమలు చేశామని ప్రచారంలో చెప్పుకుంటామని ఎవరికి వారు ధీమాతో ఉన్నారు. రిజర్వేషన్లు రాక ముందే గ్రామాలలో నువ్వ నేను అంటు అన్ని పార్టీల నాయకులు ప్రచారం చేస్తున్నారు. రిజర్వేషన్లు వస్తే తన భార్యను సైతం పోటీ చేయించడానికి కొందరు సిద్ధమవుతున్నారు. సర్పంచ్‌గా పోటీచేయాలంటే లక్షలాది రూపాయలు ఖర్చు చేయాలి. ఓటర్లను మెప్పించాలి. ఇందుకోసం కొందరు పొలలు, ప్లాట్లు అమ్మి రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. గ్రామాలలో వార్డు మెంబర్లు, సర్పంచ్ ఎన్నికలు అంటే హల్‌చల్ ఉంటుంది. అన్ని పార్టీలు లోక్‌సభ, శాసనసభ ఎన్నికల కంటే మిన్నగా ఉంటాయి సర్పంచ్ ఎన్నికలు. గ్రామాలలో ఓటర్లు ఇతర ఎన్నికల అభ్యర్తులను అంతగా పట్టించుకోరు. కానీ అదే సర్పంచ్ ఎన్నికలంటే పోటీలలో ఉండే అభ్యర్థులు ఎలాంటి వాడు, గ్రామంలో మంచిపేరుందా.. గెలిపిస్తే తమ సమస్యలు పట్టించుకుంటాడా.. అనేవి సవాలుగా తీసుకుంటారు. గ్రామస్తుల మనస్సులో తాను ఉండాలని, తన మాటే నెగ్గాలని, అందరి దృష్టిలో తాను పంచాయతీకి రాజాగా మెలగాలని పోటీచేసే వారు అనుకుంటారు. హంగు ఆర్బాటం కనబరుస్తు సర్పంచ్ ఇలా ఉండాలని కోరుకుంటారు. సర్పంచ్‌గా గెలవాలంటే లక్షలాది రూపాయలు ఖర్చు చేయాలి. పొలం, ప్లాట్లు అమ్ముకొని రంగంలోకి దిగుతు ప్రత్యర్థులను తట్టుకుంటు ముందుకుపోవాలి. నోటిఫికేషన్‌వచ్చిన దగ్గర నుంచి పోలింగ్ వరకు పోటీచేసే అభ్యర్తులు ఇంటింటికి తిరిగి ఓటర్ల మెప్పు పొందాలి. రోజుకొక కులం వారికి మటన్, మందు, అవసరమైతే డబ్బులు పంచాలి. ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికే ఓటు, వాళ్ళ ఇంటి నుంచి ఇస్తున్నారా... డబ్బులు, మళ్లీ గెలిస్తే రెండింతలు సంపాదించుకుంటారని, ప్రతి ఓటరు అభిప్రాయం. గత సర్పంచ్‌లు పనులు చేసి పైసల కోసం ఎదురుచూసిన సంఘటనలు ఉన్నాయి. కొందరు అప్పుల బాధలు తట్టుకోలేక భూములు అమ్ముకొని బాకీలు తీర్చారు. కొందరు ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారు. సర్పంచ్‌లు ఎమ్మెల్యే వస్తే వారిని మెప్పించే విధంగా ఆదరించాలి. నాయకులు వచ్చినా, అధికారులు వచ్చినా టీలు, భోజనాలు చేయించాలి. అన్ని విధాల అందరిని మెప్పిస్తే పనులు ఇస్తారు, లేకుంటే చూసి చూడనట్టు వ్యవహరిస్తారు. అందుకే అన్ని ఆలోచించి సర్పంచ్ పదవికి పోటీచేయాలి. కొన్ని గ్రామాలలో కుటుంబపాలన కొనసాగితే, కొన్ని గ్రామాలలో గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి. అందుకే గ్రామాలలోని ఓటర్లలో మార్పులు రావాలి. పనిచేసే వారికే పట్టం కట్టాలని గ్రామాలలో చర్చ జరుగుతుంది.

# టిఆర్ఎస్ఎంఎ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు



ప్రజాపక్షం / ఆర్మూర్ :తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టిఆర్ఎస్ఎంఎ) అన్ని జిల్లాల్లో సమర్ధవంతమైన నాయకత్వం సమన్వయాన్ని నిర్ధారించడం ద్వారా ప్రయివేటు పాఠశాలల రంగాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని ఈ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర టిఆర్ఎస్ఎంఎ అధ్యక్షుడు సాదుల మధుసూదన్ తెలిపారు. టిఆర్ఎస్ఎంఎ నిజామాబాద్ యూనిట్‌కు అడహాక్ కమిటిని ఏర్పాటు చేయాలని కార్యదర్శి రమేష్‌రావు, కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి, ఈసి సభ్యుడు పి. సుందర్ నిర్ణయించారు. నిజామాబాద్‌లోని ప్రయివేటు స్కూల్ మేనేజ్‌మెంట్‌ల పనితీరును పర్యవేక్షించడానికి క్రమబద్ధీకరించడానికి, కీలకమైన సమస్యలను పరిష్కరించడానికి ఈ కమిటిని నిర్ణయించబడ్డాయి. ఈ కమిటిలో కన్వీనర్‌గా క్రాంతి, సభ్యులుగా డి. శశిధర్ రావు, ఎల్.ప్రసాద్, ఆర్.రామ కృష్ణ, ఎం. గంగారెడ్డిలుగా నియమించబడ్డారు. ఈ ప్రాంతంలోని విద్యారంగాన్ని మెరుగుపరచడానికి ఈ కమిటిని ఏర్పాటు చేశారు. అడ్‌హాక్ కమిటి సభ్యులు, రాష్ట్ర నాయకుల సమక్షంలో ప్రమాణం చేశారు. తక్షణమే అమలులోకి వస్తుంది. జిల్లాలో కార్యకలాపాలను నిర్వహించడానికి సులభతరం చేయడానికి బాధ్యత వహిస్తారని వారు అన్నారు. ఈ సమావేశంలో ఆర్మూర్ మండల అధ్యక్షులు ఎ.మల్లయ్య, కార్యదర్శి ప్రవీణ్ పవార్, కోశాధికారి టి.వేణు, ఆర్మూర్ మండలానికి చెందిన గంగా రీడి హైస్కూల్, శ్రీ గణేష్, మానస హైస్కూల్, ఎం.డి. అజీజుద్దీన్ సురోష్ హైస్కూల్ ఇతర ప్రముఖ సభ్యులు పాఠశాలలో నూతనంగా ఎన్నికైన అడ్‌హాక్ కమిటి సభ్యులను అభినందించారు.

# గ్రామ దేవతలకు గంగ నీటితో అభిషేకం



ప్రజాపక్షం / ఆర్మూర్ :మండలంలోని చేపూర్ గ్రామ విడిసి సభ్యుల ఆద్వర్యంలో శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుంచి నీళ్ళు తీసుకు వచ్చి ఆదివారం ఘనంగా గ్రామ దేవతలకు గంగ నీటితో అభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు, విడిసి అధ్యక్షుడు మేడిపల్లి శ్రీకాంత్, కార్యదర్శి బొర్రన్న, కోశాధికారి రుక్మాజీ, విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూలింగేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో స్వయంభూ వెలసిన శివ లింగేశ్వర, నంది విగ్రహాల వద్ద ఆలయ నిర్మాణానికి నేడు భూమి పూజ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఉప్పు సురేష్, సభ్యులు తెలిపారు. గ్రామస్తులు, పెద్దల సహకారంతో వైభవోపేతమైన ఆలయ నిర్మాణానికి వసంత పంచమి రోజున ఉదయం భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని దీనికి గ్రామస్తులు, మహిళలు, పెద్దలు శివ భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఉప్పు సురేష్ కోరారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ప్రజాపక్షం/రామగిరి: పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని మూర్తి విద్యాలయం పాఠశాలకు చెందిన 1998 99 విద్యా సంవత్సరం పదోవ తరగతి పూర్వ విద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకుని అలనాటి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం నిర్వహించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు పంచుకున్నారు. ఈ కార్యక్రమం అదే జూలపల్లి గ్రామంలోని పాఠశాల ప్రదేశంలో గల పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి విద్యార్థులు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరు ఇక పై ప్రతి సంవత్సరం అందరు కలుసుకుంటూ.. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలోఅలనాటిఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన,స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలి



ప్రజాపక్షం /రామగిరి :అంబేద్కర్ ఆలోచన విధానం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వక్తలు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలయ పౌండేషన్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పూలే అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి స్ఫూర్తి దాయకమైన భారత రాజ్యాంగన్ని రచించిన అపర మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా భారత దేశ పౌరులందరు శాంతి, సామారస్యంతో తమ జీవితాలను గదుపవచ్చున న్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా పూలే, అంబేద్కర్ విగ్రహాలకు జ్ఞాన మాల వేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో.. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య, ఆలయ పౌండేషన్ సీ. ఈ. వో తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబటి కనకయ్య, వివిధ పార్టీల, సంఘాల నాయకులు మచ్చగిరి రాము, నల్లవెల్లి శంకర్,గడప కృష్ణమూర్తి, గుర్రం లక్ష్మి మల్లు, తాటికొండ శంకర్, మట్ట శంకర్, రంగు సత్యనారాయణ గౌడ్, నీలం శ్రీనివాస్, దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, తొగారి అశోక్, అనవేన లక్ష్మి రాజం, నక్క శంకర్, చాట్ల రాయమల్లు, దాసరి రామచంద్రం, భూపెల్లి మల్లేష్,మహమ్మద్ యూసుఫ్ లల్లూ, నీల రాజయ్య, గుర్రాల చంద్రమౌళి, పంతకాని రవి, అగ్గిమల్ల నర్సయ్య, పొనగంటి రవి, మల్లారపు అరుణ్ కుమార్, ఇమామ్, ఇనగంటి మురళి మనోహర్ రావు, ప్రభాకర్ రావు, స్వామి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండల ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండల ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీని ఆదివారం ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రోళ్ల మారుతిని, ఉపాధ్యక్షులుగా పోతనపల్లి ప్రకాష్, ఎరోళ్ల పోశెట్టిని, ప్రధాన కార్యదర్శులుగా పెరవల్లి నాగభూషణ్, తాడెం అబ్బయ్యలను, కోశాధికారిగా కాశిగొల్ల మల్లయ్యను, సహాయ కార్యదర్శిలుగా కొండ్ర పాండు, పిల్లనాగోయి సాయి కుమార్‌లు, ప్రచార కార్యదర్శిగా బెక్యం భాస్కర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య, మహిళా సంఘం జాతీయ నాయకురాలు యమున, జిల్లా నాయకురాలు సుధ, సావిత్రి మాదిగ, ఒడ్డిగారి గంగామణి మాదిగ, పిల్లనాగోయిల రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మ కొండూరులో శతచండీ యాగ మహోత్సవం



ప్రజాపక్షం / నందిపేట్ :నందిపేట్ మండలంలోని చౌడమ్మ కొండూరు గ్రామంలో సోమవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు శత చండీ యాగ మహోత్సవం కుంభాభిషేకం నిర్వహించనున్నట్టు గ్రామాభివృద్ధి కమిటి తెలిపింది. ఈ సందర్భంగా ఆంజనేయ, నవగ్రహ విగ్రహ ప్రతిస్టాపన జరుగుతుందని వారు చెప్పారు. సోమవారం విగ్రహాలు, అమ్మవారి ఊరేగింపు ఉంటుందని, చండీ హోమం కార్యక్రమాలు జరుగుతాయని ప్రతిరోజు హోమం కొనసాగుతుందని చెప్పారు. చివరి రోజు విగ్రహ ప్రతిష్టాపన, పూర్ణాహుతి ఉంటుందని, దేవాలయ అభివృద్ధి కమిటి తెలిపింది. భక్తులు హాజరు కావాలని వారు కోరారు.